# ముని్సపాలిటీలో ఫ్రీ ఆడిట్‌పై అవగాహన

శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త: ముని్సపాలిటీలో ఫ్రీ ఆడిటింగ్ విధానం అమలు చేయడంపై తిరుపతి జిల్లా పరిధి లోని ముని్సపాలిటీలో ఫ్రీ ఆడిటింగ్ విధానంపై ముని్సపల్ కమిషనర్లకు, అకౌంటెంట్ సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆడిటింగ్‌డైరెక్టర్ హరిప్రకాష్ విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేటి నుంచి ఆన్‌లైన్ ఆడిటింగ్ విధానం అమలులోకి వచ్చిందని రానున్న రోజుల్లో యూ నివర్సిటీలు, స్థానిక సంస్థలు అన్నింటిలోను ఫ్రీ ఆడిటింగ్ విధానం తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఫ్రీ ఆడిటింగ్ విధానం, పోస్ట్ ఆడిటింగ్ విధానంలో తేడఆలు తెలిపారు. నిధులు ఖర్చు చేసిన తర్వాత ఆడిట్ చేస్తే నిధులు దుర్వినియోగం అవుతాయని వాటిని రికవరీ చేయడం కష్టంగా మారుతోందని తద్వారా విధులు నిర్వహించిన వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితిని తప్పించి ప్రతి పైసాకు జవాబుదారీ తనం




తీసుకురావ డానికి ఈవిధానాన్ని తీసుకువచ్చి నట్లు తెలిపారు. తొలుత ఈవిధానం దేవదాయ శాఖలో తీసుకువచ్చా మని, రెండో దశలో ముని్సపాలి టీల్లో అమలు చేస్తున్నామన్నారు. తదుపరి దశల్లో యూనివర్సిటీల్లో గ్రామ పంచాయతీల్లోను ఫ్రీ ఆడిటి ంగ్ విధానం తీసుకురావడం జరుగుతుందన్నారు. నేటి నుంచి పోస్ట్ ఆడిట్ విధానంలోను ఆన్‌లైన్ ఆడిట్ విధానాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. నేటి నుంచి పోస్టు ఆడిట్ విధానంలోను ఆన్‌లైన్ ఆడిట్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి జయపాల్, ముని్సపల్ కమిషనర్లు బాలాజీనాయక్, నరేంద్రకుమార్, వెంకటరామారావు, శ్రీనివాసులు, రాజంపేట కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## చందమామ పిలవగా...
# షార్ పులకరింతగా...

**- చంద్రయాన్-3 ప్రయోగంతో పండుగ వాతావరణంలో శ్రీహరికోట**
**- 9 రోజుల వ్యవధిలోనే మళ్లీ ఇంకో ప్రయోగం- ఒకేసారి ఐదు భవనాలలో రాకెట్ల అనుసంధానానికి షార్‌లో సౌకర్యాలు**



ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ శీర్షభాగంలో అమర్చి ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం

శ్రీహరికోట (తడ), జూలై 11 ప్రభాతవార్త : చంద్రయాన్-3 ప్రయోగంతో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట సందడిగా ఉంది. అత్యంత భద్రత ప్రదేశమైన ఈ రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రస్తుతం కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగంతో మరింత పటిష్టమైంది. షార్ అడవుల్లో సిఐఎస్ఎఫ్ దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గంలోను, షార్‌లోని మొదటి రెండవ గేట్ల వద్ద, లాంచ్ ప్యాడ్ వరకు అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, కోస్ట్ గార్డ్ గస్తీ తీవ్రం చేశారు. మూడురోజుల ముందు నుంచే షార్ భద్రత వలయంలో ఉంది. ఇదిలావుంటే శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగ తుది ఏర్పాట్లు ఒకవైపు జరుగుతుంటే మరోవైపు పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. అనంతరం 9 రోజుల వ్యవధిలోనే ఈ నెల 23న ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్‌ను ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్, మలేషియా వంటి దేశాల కమర్షియల్ శాటిలైట్లను అంతరిక్షంలోకి చేర్చబోతున్నారు. ఒకేసారి షార్‌లో ఐదు రాకెట్లను అనుసంధానం చేసుకునే సౌకర్యాలు ఉన్నాయి. మరో రెండు రాకెట్లు మొదటి, రెండవ ప్రయోగ వేదికలపైకి చేరి తుది పరీక్షలు జరుపుకోవడానికి కూడా అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో షార్‌లో కేవలం చంద్రయాన్-3తో సరిపెట్టుకోకుండా పదేపదే లాంచింగ్‌లు జరపడానికి శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు.



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

# ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు

**-నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన -హౌసింగ్,నాడు-నేడు,అంగన్వాడీ కేంద్రాల పరిశీలన**
**-సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేపట్టేల చర్యలు -కలెక్టర్ సగిలి షన్మోహన్**

పలమనేరు, జూలై 11, ప్రభాతవార్త: పలమనేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహాన్ సుడిగాలి పర్యటన చేపట్టారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన మండల స్థాయి అధికారులకు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వివరాలు సేకరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పలమనేరు మండలంలోని టి.ఓడ్డూరు గ్రామంలోని జగనన్న హౌసింగ్ లేఔట్‌లో 51 గృహాలు మంజూరు కాగా బిబిఎల్ స్థాయిలో 10, ఆర్ఎల్ స్థాయిలో 7, ఆర్‌సి స్థాయిలో 6 గృహాల నిర్మాణాలు ఉండగా 28 గృహాల నిర్మాణం పూర్తి చేసుకునట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం పెంగరగుంట, కోతిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో రూ. 1.2కోట్లతో జరుగుతున్న నాడు-నేడు పనులను, మధ్యహ్న భోజన పథకాలను పరిశీలించారు. సముద్రపల్లెలో గల ఆర్‌బికె కేంద్ర నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సమందిత అధికారులకు ఆదేశించారు. కరిడి మడుగులో అంగన్వాడీలను పరిశీలించిన ఆయన పిల్లలకు నిణ్యమైన భోజనం అందించాలని ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొలమాసనపల్లెలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని పరిశీలించిన ఎన్‌సిడి సర్వే 77 శాతం పూర్తి చేశారని 100 త్వరలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బైరెడ్డిపల్లె మండలంలోని తీర్థం ప్రభుత్వ పాఠశాలను, పిహెచ్‌సిను, జగనన్న ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఆయన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి సకాలంలో వారి సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. అధికారులపై ఫిర్యాదులు అందితే తక్షణం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కుప్పస్వామి, హౌసింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణాలపై ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్



నాడు నేడు పనులపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# సేద్యగాళ్ళుగా... ప్రజలకి వాలింటీర్లు సేవ చేస్తున్నారు: భూమన

తిరుపతి కార్పొరేషన్, జులై 11, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రతి ఒక్క వాలంటీరు తమ ప్రాంతంలోని ప్రజలకు సేద్యగాళ్ళుగా సేవ చేస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో శ్రీకృష్ణానగర్, బైరాగిపట్టెడ, కుమ్మరతోపు వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులలో సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, కార్పొరేటర్లు హాజరై సర్టిఫికెట్లు అందజేసారు. మూడు క్యాంపులలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకి ఏ సర్టిఫికెట్లు అవసరమైనా, పథకాల గురించి ప్రజలు తెలుసుకోవాలన్నా ఇంటి సభ్యులుగా మారిపోయి సేవలందిస్తున్న వాలంటీర్లను సంఘ విద్రోహులుగా పవన్ కళ్యాణ్ ముద్రవేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ళలో అన్ని పథకాల ద్వారా ప్రజలకు అందిన మొత్తం 2 లక్షల 35 వేల కోట్ల రూపాయాలన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో నిర్వమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి మనమంతా తోడ్పాటును అందిస్తే రానున్న కాలంలో మరింత అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరంలో గత కొన్ని వారాలుగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్టిఫికెట్లు అవసరమైన వారి దగ్గర దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, మంజూరు అయిన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ముఖ్యమైన క్యాస్ట్, ఇన్‌కమ్, ఫ్యామిలి సర్టిఫికెట్, ఆధార్ అప్ డేట్ లాంటి 11 సర్టిఫికెట్లను ఇస్తున్నామని ప్రజలు ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకొని, వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా పొందాలని కమిషనర్ హరిత విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ నిరంతరం పేదలకు నవరత్న పథకాల ను దూరం చేయాలనే కుట్రతో వస్తున్న ప్రతి పక్ష పార్టీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమ ంలో కార్పొరేటర్లు రాజమ్మ, తూకివాకం షాలిని, రామస్వామి వెంకటేశ్వర్లు, ఆరణి సంధ్య, నరేంద్ర నాథ్, కోఆప్షన్ సభ్యులు, ఇమామ్, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, వైసిపి నాయకులు వెంకటముని రెడ్డి, తూకివాకం మహీ, మోహన్, కొల్లి రఘురామిరెడ్డి, ఉదయగిరి రమేష్, శివా, డిష్ చంద్రా, తిమ్మారెడ్డి, డిఈలు రవీంద్రా రెడ్డి, మహేష్, ఆర్ఐలు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## ప్రజాప్రతినిధులైన మమ్మల్నే పట్టించుకోరు...
# ప్రజల సంగతేంటి

**- కుప్పం ఎంపిపి అశ్విని - కుప్పం ఏరియా ఆస్పత్రిలో వైద్యులతీరు దారుణం.. అంగన్‌వాడీల్లో కోడిగుడ్లు పక్కదారి !! - పైపులైను వేయాలన్నా డబ్బులేదు.. సమస్యలపై చర్చించకుంటే ఎలా ..?? - కుప్పం మండల మీట్‌లో చర్చ..**



కుప్పం , జూలై 11 ప్రభాతవార్త : కుప్పం ఏరియా ఆస్పత్రిలో వైద్యుల తీరు దారుణంగా ఉంది.. ఆస్పత్రికి వచ్చే ప్రజాప్రతినిధులనే పట్టించుకోవడం లేదు.. మరి సామాన్య ప్రజలను ఎలా పట్టించుకుంటారని కుప్పం ఎంపిపి అశ్విని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంకు చితూ_ _రు ఎం.పి. రెడ్డెప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుప్పం ఏరియా ఆస్పత్రికి ఎంపిపి, జడ్పీటిసి, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్లు వచ్చినా స్పందించరా అని ఎంఎస్ విజయ కుమారిని ఎంపిపి ప్రశ్నించారు. వైద్యులు పనితీరు మార్చుకోవాలన్నారు. కుప్పం మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్దిదారులకు అందించాల్సిన కోడిగుడ్లు పక్కదారి పడుతున్నాయని సిడిపిఓ అరుణశ్రీని ప్రశ్నించారు. పలుచోట్ల కుళ్లిపోయిన కోడిగుడ్లను మహిళలు, పిల్లలకు సరఫరా చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వమ్ము చేయవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎంపి రెడ్డెప్ప సూచించారు. కాగా హాస్టల్ విద్యార్థులకు ఆర్నెల్లుగా కాస్మొటిక్ చార్జీలు రాలేదని అధికారులు ఎంపి దృష్టికి తెచ్చారు. ఇక మండలంలో జరుగుతున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని కోరారు. కాగా మండల సమావేశం కేవలం గంట మాత్రమే కొనసాగించి ముగించేశారు. మరో పక్క గ్రామ పంచాయతీల్లో నిధులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని సర్పంచులు సమావేశం బయట వాపోయారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు వేయాలన్నా, లైట్లు ఏర్పాటు చేయాలన్నా డబ్బుల్లేవని ఇలాంటి వాటిపై చర్చిద్దామంటే సమావేశం ముగించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, వైస్ ఎంపిపి షౌకత్ అలీ, కో ఆప్షన్ అతహర్, ఎంపిడిఓ జానకమ్మ, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ భాగ్యరాజ్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్భందీగా చేపట్టాలి: జేసి



తిరుపతి కలెక్టరేట్, జులై 11, ప్రభాతవార్త : రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి ఈ నెల 12,13వ తేది రెండు రోజుల పాటు తిరుపతి జిల్లాలో పర్యటించనున్నట్లు ఏర్పాట్లు పగడ్భందీగా చేపట్టాలని జేసి డికె బాలాజీ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో కేంద్ర మంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో జేసి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ నెల 12న సాయంత్రం 4.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని 4.45 గంటలకు కొత్త పాలెం వద్ద గల జాతీయ రహదారి వద్ద మొక్కులు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. రాత్రి 7.15 గంటలకు స్థానిక తాజ్ హోటల్ వద్ద ఎలక్ట్రికల్ బస్సు రిట్రో ఫిట్టేడ్ పరిశీలించి ప్రారంభిస్తారు. రాత్రి తిరుమలలో బస చేసి ఈ నెల 13న ఉదయం తిరుమల శ్రీ వారి తోమాల సేవతో పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శించుకుని 11.10 గంటలకు ఎస్‌వి యూనివర్సిటీ స్టేడియంలో జాతీయ రహదారులను జాతికి అంకితం చేయనున్న కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హెలికాప్టర్‌లో అన్నమయ్య జిల్లా నక్కలదిన్నె వద్ద గల స్వాస్థ్య హాస్పిటల్ ప్రారంభించి తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని సాయంత్రం 4.45 గంటలకు నాగపూర్ తిరుగు ప్రయాణం కానున్నారని వివరించారు. బుధవారం ఎయిర్ పోర్టు వద్ద జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఎస్‌వి యూనివర్సిటీ స్టేడియం వద్ద జరిగే బహిరంగ సభ వద్ద విధులు కేటాయించిన అధికారులు ఏర్పాట్లు పగడ్భందీగా చేపట్టాలని అన్నారు. సభాస్థలి వద్ద వాటర్ ఏర్పాటు, పార్కింగ్, పరిశుభ్రత వంటివి వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు వుండాలని అన్నారు. ఈ సమీక్షలో డిఆర్ఓ కోదండరామి రెడ్డి అడిషనల్ ఎస్‌పి వెంకట్రావు, నగర పాలక కమిషనర్ హరిత, జాతీయ రహదారుల పిడిలు వెంకటేశ్వర్లు, దేవేష్ గోయల్, కార్తిక్, ఆర్డిఓ కనకనరసారెడ్డి, రామారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎయిర్ పోర్ట్ వద్ద, జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే ప్రాంతాన్ని ఎస్‌వి యూనివర్సిటీ స్టేడయం వద్ద జరిగే బహిరంగ సభ జరగనున్న ప్రదేశాన్ని జెసి పరిశీలించి పలు సూచనలు చేసారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథకాలు : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



చిల్లకూరు, జులై 11 ప్రభాతవార్త:రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి పథకాలు చేపడుతున్నారన్నారు. మంగళవారం ఎమ్మెల్యే బల్లి కళ్యాణ్ చక్రవర్తి తూర్పు కనుపూరు, తమ్మినపట్నం గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అదే విధంగా చిల్లకూరు సచివాలయంలో కూడా గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికేట్లు ప్రజలకు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా వారు తెలిపాఉ. అనంతరం చిల్లకూరు సచివాలయంలో 1442 సర్టిఫికేట్లు, కనుపూరు సచివాలయంలో 350 సర్టిఫికేట్లు, తమ్మినపట్నం సచివాలయంలో 1508 సర్టిఫికేట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరందామరెడ్డి, టిఎల్‌డిఓ వాణి, తహశీల్దార్ కె. శ్రీనివాసులు, ఎంపిడిఓ నిర్మల దేవి, స్పషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, జడ్పిటిసి శీనయ్య, ఏఎంసి వైస్ ఛైర్మన్ పట్టు గోవర్ధన్, సర్పంచులు నెల్లిపూడి సుబ్రమణ్యం, అన్నాడిశెట్టి నాగమ్మ, నాయకులు దువ్వూరు కృష్ణా రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, ఓబ్బాయి శివకుమార్, ఎస్ఐ గోపాల్, విఆర్‌ఓలు బాలాజీ, ఏడుకొండలు, గిద్దలూరు రమణయ్య, పంచాయితీ కార్యదర్శులు గరుడయ్య, పల్లవి, చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

తిరుపతి టౌన్, జులై 11 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ హరి ఆద్వర్యంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ రూప్‌కుమార్, హరినాథ్, కిరణ్ నాయక్, జుబేర్, శ్వేత ఎస్వో నాగేంద్ర కుమార్, డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లులతో, నర్సింగ్ విద్యార్థినులతో టౌన్ క్లబ్ వరకు నిర్వహించారు. స్విమ్స్ కూడలి నందు మానవహారం ఏర్పాటు చేసి అందరిచే ప్రతిజ్ఞ చేయించడమైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకు జనాభా పెరిగిపోతున్నదని, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను నివారించేందుకు, అధిక జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం జులై 11వ తేదిన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చిన్న కుటుంబం యొక్క ఆవశ్యకతను తెలియజేసి కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు, శాశ్వత పద్ధతులపై అర్హులైన దంపతులకు అవగాహన కార్యక్రమాలు వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తోందని తెలిపారు.

## పరమపవిత్రం...
# ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**-భక్తితో పరిమళజలాల సంప్రోక్షణం**



తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పరమపవిత్రంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు పరమపవిత్రంగా...ఒక మహాయజ్ఞంలా ఈ కార్యక్రమం చేపట్టారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు, టిటిడి డిఎల్ఓ జస్టిస్ వీరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, అర్చకుడు కిరణ్‌స్వామి, అర్చకులు, ఉద్యోగులు పాల్గొని దాదాపు ఐదుగంటలపాటు ఆలయం అంతటా పరమపవిత్ర జలంతో శుద్ధి చేశారు. 17వతేదీ సోమవారం ఆణివార ఆస్థానం సందర్భంగా మంగళవారం ఈ కార్యక్రమం చేపట్టారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం "చారిత్రాత్మకం"

- చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



**తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లందించాలనే లక్ష్యమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి ' జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. లబ్దిదారులకు మేలును చేకూర్చే జగనన్న సురక్ష కార్యక్రమం ఓ చారిత్రాత్మకమని కొనియాడారు. మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తిరుచానూరు, దుర్గసముద్రం పంచాయతీలలో నిర్వహించారు. తిరుపతిరూరల్ మండలంలో 3,151 సర్టిఫికేట్స్‌ను లబ్దిదారులకు మోహిత్‌రెడ్డి అందజేసారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్దికి దిక్సూచిగా జగనన్న మారారని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థపై జనసేన నేత పవన్ కళ్యాణ్ చేసిన వాక్యలను తోసిపుచ్చారు. గ్రామస్థాయిలో వాలంటీర్ వ్యవస్థ సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటనారాయణ, ఇవోపిఆర్డీ గిరీధర్‌రెడ్డి, సప్తగిరి కాలనీ ఉప సర్పంచ్ వసంత అశోక్‌కుమార్‌రెడ్డి, రణధీరపురం వైకాపా నేత లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యధర్శి విజయ భాస్కర్, దుర్గసముద్రం సర్పంచ్ మిట్టపల్లి ప్రసాదరెడ్డి, పంచాయతీ కార్యధర్శి కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అనాధకు అంత్యక్రియలు .. మానవత్వపు పరిమళం

**చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త:**



జీవిత చరమాంకలో తనకంటూ ఎవరులేని నిస్సహాయ స్థితిలో అశువులుబాసిన అనాధ మహిళకు సంప్రదాయ పద్దతిలో అంత్యక్రియలు నిర్వహించిన ఆ ఇద్దరి మానవత్వం పట్ల సర్వత్రా అభినందనలు లభిస్తున్నాయి. వివరాలను గమనిస్తే.. స్థానిక పంచాయతీ కాంప్లెక్స్ వద్ద మంగళవారం గుర్తు తెలియని వృద్దురాలు మృతి చెందారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మండల కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి గుర్తు పట్టారు. శంషాద్ బేగం (70) అనే మహిళ 5 ఏళ్ళ క్రితం చంద్రగిరికి రాగా ఆమె అనాధగా గుర్తించిన ఔరంగజేబు ఆమెకు తన ఇంటి చిరునామాతో ఆధార్ కార్డు, రేషన్ కార్డులను తీసి ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయించారు. దీంతో ఆమె అక్కడా ఇక్కడా వుంటూ పెన్షన్ డబ్బులతో జీవనం సాగించేది. అయితే సోమవారం రాత్రి ఆమె తీవ్ర అస్వస్థతకు గురై తుది శ్వాస విడిచినట్లు స్థానికులు తెలిపారు. దీంతో స్థానిక కొత్తపేటకు చెందిన ముస్లీమ్ మతపెద్ద జార్ బహార్ సహకారంతో ఔరంగజేబు మృతురాలికిముస్లీమ్‌సంప్రదాయాలను అనుసరించి తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించారు.

## నాగరికతకు చిహ్నాలు రహదారులు

ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త**

ఏ నగరమైన అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా రహదారులు అవసరమని, నాగరికతకు చిహ్నాలు నూతన రహదారుల నిర్మాణాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న 14వ డివిజన్లోని శ్రీనివాస కళ్యాణ మండపాల ప్రక్క నుండి నిర్మించిన నూతన సిసి రోడ్డును ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ మధ్య తరగతి నగరాల్లోనే తిరుపతి నగరంలో ఏర్పాటు అవుతున్న అభివృద్ధి రహదారులు మరెక్కడా జరగడం లేదన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో కమిషనర్ హరిత పర్యవేక్షణలో నిరంతరం ప్రజలకు అవసరమైన రహదారులు నిర్మించడం, కాలువలు నిర్మించడం, పరిశుభ్రతకు పాటుపడడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, నాయకులు అనీల్ రెడ్డి, జాషువా, రెడ్డి వారి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డిఈ మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, శానిటేషన్ సూపర్‌వైజర్ చెంచెయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల్లో బృందమ్మ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకురాలు బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలను అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటారమేష్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ అధ్యక్షుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, పట్టణకార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, రామచంద్రయ్యల పర్యవేక్షణలో జన్మదిన వేడుకల సందర్భంగా సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. కొత్తపేట కార్గిల్ సెంటర్, వినాయకుని గుడిలలో పూజలు జరిపారు. పార్టీ కోసం అహర్నిశలు పాటు పడుతున్న ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని 101 కొబ్బరి కాయలు కొట్టారు. శ్రీకాళహస్తి అభివృద్దిలో మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి బృందమ్మ చేదోడు, వాదోడుగా సహకరించి ఆసుపత్రి, దేవాలయంలో పలు సంస్కరణలు, అభివృద్ధికి దోహదపడ్డా న్నారు. ఈకార్యక్రమాల్లో చెంచయ్యనాయుడు, మన్నల్‌రవి, ఉమేష్‌రావు, షాకిర్ అలి, వెంకటేశ్వరచౌదరి, నెమ్మకూరు బుజ్జి, మునిరాజయాదవ్, శ్రీనివాసులురెడ్డి, అస్మత్, కరీం, మహిళా అధ్యక్షురాలు సుమతి, మల్లేశ్వరమ్మ, లక్ష్మీ, సునీమ, దుర్గమ్మ, చంద్రకళ, డివి.నారాయణ, ఖాదర్‌బాషా, సుజితరెడ్డి, హేమంత్ రాయల్ తదితరుల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## ఎంప్లాయిస్ యూనియన్‌కు అండగా నిలుస్తా!

అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త** ఆర్‌టిసి ఎంప్లాయిస్‌యూనియన్‌కు ఎల్ల వేళల్లో అండగా నిలుస్తానని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, యూనియన్ గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆర్‌టిసి ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు. యూనియన్ కార్మికుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏ సంస్థ అయినా కార్మికుల శ్రమతోనే మనుగడ సాగిస్తుందన్నారు. ఆర్‌టిసికి ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదురౌతున్నా కార్మికుల శ్రమతో ముందుకు సాగుతున్నదని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంప్లాయిస్‌యూనియన్ నాయకులు డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసకుమార్, నరసింహులు, సివి బేబీమాధవ, రోశయ్య, జిపిఎస్ అచారి, చంద్ర, గంగాధరం, రాజ్‌కుమార్, సెల్వ, ఉదయ్, ఆర్ఎస్ఎస్ రెడ్డి, సుబ్బయ్య, మురళి, బాలాజి, కాటయ్య, వెంకటేశ్వర్లు, మహిళ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఊరందూరులో బృందమ్మ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 11 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలను కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిరాడంబరంగా జరుపుకున్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ తరపున బృందమ్మ తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పోటీ చేయనున్నారని ఆయనను గెలిపించాలని బృందమ్మ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఊరందూరు గ్రామంలోని వారి స్వగృహంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆమెను దుశ్శాలువతో సత్కరించారు. సంబరాల్లో మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు, కంఠారమేష్, మునిరాజానాయుడు, సుమతి, దుర్గమ్మ, జగదీశ్వరరెడ్డి, షాకిర్ అలి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంఎస్‌రెడ్డి, మునిరాజాయాదవ్, విజయ, సన్నీ, కరీం, బషీర్, అస్మత్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా.. చక్రాల ఉష



**తొట్టంబేడు, జూలై 11 ప్రభాతవార్త** తెలుగదేశంపార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 153 రోజైన మంగళవారం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొత్తపల్లి వద్ద 2వేల కిలోమీటర్లుకు చేరింది. ఈసందర్భంగా చక్రాల.ఉష మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని రాష్ట్ర భవిష్యత్తును బాగుచేయడానికి నారాలోకేష్ యువగళం పాద యాత్ర చేపట్టారన్నారు. ఈపాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. అంతేకాకుండా త్వరలో ప్రారంభమయ్యే మహిళాశక్తికూడా విజయవంతం చేయాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పథకాలు అమలుకే జగనన్న సురక్ష కార్యక్రమం

**శ్రీకాళహస్తిరూరల్,(ఏర్పేడు), జూలై 11 ప్రభాతవార్త**

పథకాలు అమలుకే జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని సిఎం ప్రవేశపెట్టారని వాగివేడు ఉపసర్పంచ్ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం నిర్వహించారు. 502మంది దరఖాస్తుదారులకు 11రకాల ధృవీకరణపత్రాలను ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా పంపిణీచేయడం జరిగిందన్నారు. ఆధార్‌సేవలు సుమారు 36మందికి ఉచితంగా అందించామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసుదేవరెడ్డి, ఎంపిడిఓ రఫిఖాన్,, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి హరి, వీఆర్‌ఓలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 11, ప్రభాతవార్త** తిరుపతి అర్బన్ పార్వతిపురం నందు శ్రీ మాతమ్మ వారి కొలువు జరుగున్నాయి 13వ తేది నుండి 17వ తేది వరకు జరుగుతుంది. బుధవారం ఉదయం అమ్మవారికి అంబుళ్లు పోయుట రాత్రికి అమ్మవారి పుట్ట కథ కార్యక్రమం జరుగునని, గురువారం ఎదురు కుంభాలు కార్యక్రమం జరుగును శుక్రవారం రేణుకమ్మ వారి ముక్కు వేయుట రేణుక దేవి ముగ్గు దిష్టి తీయుట సాయంత్రం తప్పస్సు మాను ఎక్కుట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. శనివారం గౌరమ్మ కథ చెప్పుట, ఆదివారం ఆఖరి రోజు ఉదయం అమ్మవారికి పొంగళ్ళు నివేదన, అమ్మవారి ముగ్గు వేయుట సాయంత్రం ఏడు గంటలకు అగ్ని ప్రవేశం జరుగును పార్వతిపురం గ్రామ పెద్దలు గుడిపిన పెద్ద ఎం. గోవిందయ్య, తాడిపర్తి వెంకటేశు, గంటల రఘురామయ్య, పార్వతిపురం యూత్ ఆరుముళ్ళు మహేష్, తాడిపత్రి హరీష్, పవన్ కుమార్, ముఖేష్, చందు, ప్రసన్న అందరు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

## పవన్ కళ్యాన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**నింద్ర, జూలై 11 ప్రభాతవార్త :** రాష్ట్ర జనసేన అధినేత పవన్ కళ్యాన్‌పై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యంపిపి దీపా జలంధర్‌రాజు డిమాండ్ చేసారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో మండలంలోని 21 పంచాయితీలోని వాలంటీర్లు ఆధ్వర్యంలో పవన్ కళ్యాన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసారు .ఈసందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో అధికారంలో వచ్చిన తరువాత దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వాలంటీర్లు వ్యవస్థ తీసుకొని వచ్చి 50 కుటుంబా లకు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సులభతరంగా అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణరెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి మేరీజయరామ్, నాయకులు బాబురెడ్డి, సంపత్‌కుమార్, కుప్పరాజు, వీరయ్యనాయుడు, చార్లీ, రాము, దాము, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగ విత్తన శుద్ధి తప్పనిసరి

సబ్సిడీ ధరలకు డ్రిప్పు, స్ప్రింక్లర్స్
మండల ఉద్యానవన శాఖ అధికారి శైలజ



**చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త:**

ఆకుపచ్చ తెగులు, నెక్రోసిస్ వంటి వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకై వేరుశెనగ విత్తనాలు శుద్ధి తప్పనిసరి చేయాలని మండల ఉద్యానవన శాఖ అధికారి శైలజ అన్నారు. పనపాకం పంచాయతీలో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం తిరుపతి, ఏటిఎంఏ వారి సౌజన్యంతో మామిడి తోటలలో కోతల అనంతరం తీసుకోవాల్సిన సస్యరక్షణపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిసిజిఎస్-1694 (వశిష్ట) రకం, వరిలో కెఎన్ఎం-1638, యంటియు-1010 రకాలు అనుగుణం అన్నారు. మామిడి కోతల అనంతరం 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి కల్పించి కొమ్మల కత్తిరింపులు తప్పనిసరి చేయాలన్నారు. ఆపై కాపర్ అక్సీక్లోరైడ్ 3 గ్రాములు, క్లోరోపైరిపాస్ 3 మి.లీ., వేప నూనె 1500 పిపిఎం 3.మి.లీ. ఒక లీటరు నీటిని కలిపి కాండము, టివిపై కొమ్మలపై పూర్తి స్థాయిలో పిచికారి చేయాలన్నారు. ఆపై 2 సార్లు లోతు దుక్కులు చేసుకుని 10 సంవత్సరాలు పైబడిన చట్లకు 1 కేజీ పొటాష్, 100 కేజీలు పశువుల ఎరువును చెట్ల పదులలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి ఏడిఏ కె.వి.రాధాదేవి, వ్యవసాయ అధికారి కె.వి.శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ సహాయకులు టి.ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఇదే జగనన్న సురక్ష లక్ష్యం..!
వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం వద్ద, ఎం.కొంగరవారిపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల పౌర సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలతో పౌర సేవల కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ప్రభుత్వ పథకాలను తమ ఇంటి వద్దే అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో వివిధ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న 866 మంది సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్‌రెడ్డి, తహశీల్దార్ శిరీషా, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ అమృత, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులగారి సుజాత, ఈఓపిఆర్‌డి శశిరేఖ, ఎస్ఐ హిమబిందు, వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ హారతి, విఆర్‌ఓలు నాగరాజ, అశోక్‌కుమార్, హరి, పురుషోత్తం, మాజీ ఎంపిటిసి పసల నాగరాజ, వైసిపి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సూరి, యారాశి రామ్‌తేజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రహించిన వలంటీర్లు

**నగరి, జూలై 11 ప్రభాతవార్త:**



జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై వలంటీర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్‌కార్యాలయం నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మతో ప్రజాప్రతినిధులతో కలసి నిరసన ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మను చీపురుతోను, చెప్పులతోను కొట్టిన వలంటీర్లు దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లంటే పవన్‌కళ్యాణ్‌కు చులకనై పోయిందన్నారు. ఆడవారిని ట్రాప్ చేసే నీచ సంస్కృతి వలంటీర్లకు లేదన్నారు. పచ్చ కామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు పవన్ కళ్యాణ్ ధోరణి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని వలంటీర్లతో మున్సిపల్‌చైర్మన్ నీలమేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ బాలన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్లు బిలాల్, గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఎల్లప్పరెడ్డి, ఆనందకుమార్, యాకోబు, చిన్నదొరై తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**పుత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:**



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని పుత్తూరు మండలం వలంటీర్లు డిమాండ్ చేశారు. పుత్తూరు మండలంలోని వలంటీర్లు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్వేటినగరం రోడ్డు కూడలి వద్ద నిరసన చేపట్టారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు, ఐక్యవేదిక పాల్గొన్నారు.

## అబద్ధాలు అలవోకగా వల్లించడమే అభివృద్ధా...- బసంతి

**పుత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:**



ఇటీవల పుత్తూరు మున్సిపాలిటీ 27వ వార్డు రాచపాళెంలో జగనన్న సురక్ష పథకంపై సమావేశానికి విచ్చేసిన మంత్రి రోజా నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడమే అభివృద్ధి అని అనుకుంటున్నారని ఇది సరైన విధానం కాదని చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి, రాచపాళెం కౌన్సిలర్ బసంతి పేర్కొన్నారు. ఇష్టారీతిన కరెంటు చార్జీలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో మీరు అధికారంలోకి వచ్చాక కొత్తగా ఏ కంపెనీలు తీసుకురాక ఉన్న కంపెనీలను పొగబెట్టి తరిమేస్తున్నారన్నారు. రెండేళ్ల ఏపీఐఐసీ చైర్‌పర్సన్‌గా, ఒకటిన్నర ఏడాది మంత్రిగా నగరి నియోజకవర్గంలో ఎన్ని కంపెనీలు తెచ్చారో వాటి పేర్లు చెప్పండని ప్రశ్నించారు. మీకు రాజకీయ ఓనమాలు దిద్దించిన చంద్రబాబునఇ విజనరీనా విస్తరాకుల కట్టా అనడం మీ నిబద్ధత లేని గుణానికి నిదర్శనమని తెలిపారు.

## అనుబంధ కమిటీ బలోపేతానికి కృషి

-టిఎన్‌టియుసి రాష్ట్ర అధికారప్రతినిధి సుబ్రమణ్యం

**తిరుపతి, జూలై 11ప్రభాతవార్త :**



తిరుపతి నియోజకవర్గంపై టిడిపి అధినేత, మాజీసిఎం చంద్రబాబునాయుడుకు ఉన్న విశ్వాసాన్ని కాపాడుకునేలా పనిచేస్తామని, అందుకు తగ్గట్లు పార్టీని బలోపేతం దిశగా తీసుకెళతామని టిఎన్‌టియుసి రాష్ట్ర అధికారప్రతినిధి కొలకలపూడి సుబ్రమణ్యం తెలిపారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను కలసి అందరినీ కలుపుకుని పనిచేస్తానన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మను కలిసి ఆమె సహకారం, ఆశీస్సులందుకున్నారు. టిడిపి అనుబంధ కమిటీ టిఎన్‌టియుసి బలోపేతానికి తనవంతు పనిచేస్తానన్నారు.

## బిజెపి బలోపేతానికి తనవంతు కృషి

-డాక్టర్‌సెల్ కన్వీనర్ డాక్టర్ కదిరి నరేష్‌బాబు

**తిరుపతి, జూలై 11ప్రభాతవార్త :**

దక్షిణాదిరాష్ట్రాలపై ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టిసారించారని, అందుకుతగ్గట్లు బిజెపి బలోపే తానికి క్షేత్రస్థాయిలో తనవంతు కృషిచేస్తానని ఆ పార్టీ డాక్టర్ విభాగం కన్వీనర్ డాక్టర్ కదిరి నరేష్‌బాబు తెలిపారు. తిరుపతిజిల్లా బిజెపి డాక్టర్ సెల్ కన్వీనర్‌గానియమితులైన డాక్టర్ నరేష్‌బాబును మంగళవారం ఉదయంబిజెపినాయకులుగుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, చంద్రారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, పాటిబండమురళి, రాజశేఖర్‌రెడ్డి, తొండమనాటిసుబ్రమణ్యంరెడ్డితదితరులుకలసిఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సన్మానించి, పార్టీ విజయానికి ఐక్యంగా పనిచేస్తామన్నారు.

## శివయ్యసేవలో భట్టి విక్రమార్క పూజలు

**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో మంగళవారం రాహుకాల సమయంలో తెలంగాణ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క కుటుంబసభ్యులతో కలసి పూజలు జరుపుకున్నారు. ప్రోటోకాల్‌మేరకు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన స్వతహాగా స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లను ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సుదర్శనంరెడ్డి టెంపుల్ ఇన్సెపెక్టర్లు సుదర్శనం, హరియాదవ్ పర్యవేక్షించారు.

# తిరుపతి డివిజన్

## భావితరాల భవిష్యత్తుకోసమే నారాలోకేష్ యువగళం పాదయాత్ర



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త** భావితరాల భవిష్యత్తు కోసమే తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర చేపడుతున్నట్లు పలువురు తెలుగుదేశంపార్టీనేతలు పేర్కొన్నారు. మంగళవారం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెట్టు వద్ద నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్రను మాజీ ఎంఎల్ఏలు సత్రవాడ మునిరామయ్య, ఎస్సీవీనాయుడులతోపాటు రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ రంగినేనిచెంచయ్యనాయుడు, రైతు నాయకుడు ప్రకాష్ నాయుడు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు కలసి జెండాలు చేతపట్టుకుని ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఏలు సత్రవాడ మునిరామయ్య, ఎస్సీవీనాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన ఎక్కువైందని రానున్న ఎన్నికల్లో అధికార ప్రజలకు తగిన బుద్దిచెప్తారన్నారు. కార్యక్రమాల్లో పాలసరఫరా మాజీ ఛైర్మన్ రావిళ్ళమునిరాజానాయుడు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు నారాయణయాదవ్, మాజీ సర్పంచ్ బత్తిరెడ్డి, కాసరం రమేష్, వజ్రంకిషోర్‌లతో పాటు పలవురు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదలపై అప్రమత్తంగా వుండాలి

సెట్విన్ సిఇఓ డా. మురళీ కృష్ణ

**తిరుపతి (క్రీడ), జులై 11, ప్రభాతవార్త**

జనాభా పెరుగుదలపై అప్రమత్తంగా వుండాలని సెట్విన్ సిఇఓ మురళీకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యునివర్శిటీ, పాపులేషన్ స్టడీస్, సోసియల్ వర్కు విభాగం, తిరుపతి నందు మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన సదస్సును సెమినార్ హాల్, పావులేషన్ డిపార్టుమెంటు, ఎస్‌వియు తిరుపతి నందు నిర్వహించడం జరుగుతుందని డా. మురళీ కృష్ణ తెలిపారు. ప్రొఫిసర్ ఎంఎస్‌ఆర్ మూర్తి మాట్లాడుతూ మన దేశస్థుడు డా. కెసిజా చరయ్య, ప్రపంచ బ్యాంక్ డెమోగ్రఫి ప్రపంచ జనాభా 5 బిలియన్ల్ దాటినందున ఆందోళన వ్యక్తపరస్తు ఆయన సూచనలు మేరకు ప్రతి సంవత్సరాలు జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేసారు. పద్మావతి డిగ్రీ, పిజి కళాశాల ఎస్‌వి క్యాంపస్ స్కూల్, డిపార్టుమెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ విద్యార్థులకు ఎలక్యూషన్ పోటీలలో ప్రతిభ కనపరచిన వారికి ప్రశంశా పత్రములు, జ్ఞాపికలు డా. వి. మురళీకృష్ణ అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి. సుజాతమ్మ, కె. మోహన్ కుమార్, మేనేజరు ఇతర సిబ్బంది సెట్విన్, తిరుపతి కార్యాలయం సిబ్బంది శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, పాపులేషన్ స్టడీస్, సోషియల్ వర్కు విభాగం, తిరుపతి కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షయ క్షేత్రంలో ఘనంగా బృందమ్మ జన్మదిన వేడుకలు

**రేణిగుంట, జూలై 11 ప్రభాతవార్త:**



మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు రేణిగుంట అభయక్షేత్రంలో మంగళవారం ఘనంగా జరిగింది. టీడీపీ మండల, పట్టణ శ్రేణులు ప్రత్యేక ప్రతిభావంతుల మధ్య బృందమ్మ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముందుగా బృందమ్మ పేరుతో కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం వివిధ రకాల వంటకాలతో ప్రత్యేక ప్రతిభావంతులకు విందు భోజనాన్ని తెలుగు తమ్ముళ్లు వడ్డించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు డి.పుష్పనాథం, కొరియర్ రవి, ఎస్సీ నాయకులు నెల్లూరు సుబ్రహ్మణ్యం, పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

## పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

**రేణిగుంట, జూలై 11 ప్రభాతవార్త:**



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తక్షణం తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని రేణిగుంట మండల వలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంగళవారం రేణిగుంట పట్టణంలో వలంటీర్లు ర్యాలీ చేసి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. నిందారోపణలు చేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడాలని పవన్‌కల్యాణ్‌కు హితవు పలికారు. కార్యక్రమంలో వలంటీర్లు మస్తాన్, రేష్మ, నూమన్, విజయలక్ష్మి, అంజలి, జమీల, దస్తగిరమ్మ, మురళి తదితరులతోపాటు మండలంలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీగంగమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్న పవిత్రరెడ్డి



**రేణిగుంట, జూలై 11 ప్రభాతవార్త:** రేణిగుంట పట్టణ శివారులోని వివేకానంద కాలనీలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లిని రేణిగుంట మండల వైసీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రరెడ్డి మంగళ వారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు శ్రీ గంగమ్మతల్లి జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు. బియ్యపు పవిత్రరెడ్డిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి అమ్మవారి దర్శనానంతరం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, కో-ఆప్షన్ మెంబరు ఉప్పురమణ, వైసీపీ సీనియర్ నేత దయాకర్‌రెడ్డి, సీపీఎం నేతలు సెల్వరాజ్, నరసింహారెడ్డి, స్థానిక వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాస్ పొదుపు సంఘాల సభ్యులకు శిక్షణ

**రేణిగుంట, జూలై 11 ప్రభాతవార్త:** రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇందిరానగర్, కరకంబాడి రాస్ కార్యాలయంలో కొత్తగా చేరిన సభ్యులకు పొదుపు సంఘాల పద్ధతులు, కట్టుబాట్లు, ఉమ్మడి బాధ్యత, విధి విధానాలు, సమగ్ర అవగాహన, అప్పు వినియోగంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించారు. శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు తీసుకున్న అప్పులను ఎంత బాధ్యతతో కణుతుల వారీగా చెల్లించాలన్నారు. తీసుకున్న అప్పుతో బాధ్యతాయుతంగా వ్యాపారం చేసుకోవాలన్నారు. అప్పుడే కుటుంబ అభివృద్ధి సమృద్ధిగా, సమపాళ్ళలో ఉంటుందని, ఆదాయాన్ని పెంపొందించే విధానాలను అలవరచుకోవాలన్నారు. కరకంబాడి పరిసర గ్రామీణ ప్రాంత సభ్యులు, రైతులందరూ పట్టణానికి అతి దగ్గరలో ఉన్నందున అన్ని రకాల కూరగాయలను, పూల మొక్కలను పెంచుకోవాలని వీటితో పాటు పాడి పరిశ్రమ, పాడి పశువుల పెరటి కోళ్ళ పెంపకం చేపట్టాలని దీనికి సంబంధించి అన్ని రకాల సూచనలను, శిక్షణలను రాస్ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పూర్తి స్థాయిలో అందిస్తారని తెలిపారు. చేతి వృత్తులపై ఆసక్తి పెరగడానికి ఉచితంగా శిక్షణలను అందిస్తున్నామని, దుబారా ఖర్చులకు దూరంగా ఉండాలని, అనవసరపు అప్పు ఆస్తి కాదని తెలియజేయడం తెలియజేశారు. కార్యక్రమంలో రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, వెటర్నరీ డా. అనూష, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, సిబ్బంది గౌతమి, ఇంధుమతి, జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేసనూరులో జగనన్న సురక్ష కార్యక్రమం

**పుత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:**



పుత్తూరు మండలంలోని నేసనూరు గ్రామ సచివాలయ పరిధిలోని సర్పంచ్ ఎం.గోవిందస్వామిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, పుత్తూరు ఎంపీపీ మునివేలమ్మ పాల్గొన్నారు. అనంతరం కుల ధృవీకరణ పత్రాలు 201, ఆదాయ ధృవీకరణ పత్రాలు 233, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు 3, పొస్సేషన్ సర్టిఫికెట్లు 1, కౌలు రైతుల కార్డులు 3, ఆధార్ కార్డు 28 పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుత్తూరు, రూరల్ సచివాలయ మండల జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌యాదవ్, మండల అధికారులు, సచివాలయకన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు దేవేందర్‌రెడ్డి, అనిల్, నరసింహులు, సుబ్రహ్మణ్యం, మురళి, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా కార్వేటినగరం ఎంపిపి జన్మదిన వేడుకలు

**కార్వేటినగరం, జూలై 11 ప్రభాతవార్త:**



కార్వేటినగరం ఎంపిపి లతాబాలాజీనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గాండ్లమిట్ట కూడలిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలాజీనాయుడు నాయకత్వం వర్ధిల్లాలన్నారు. తన తండ్రియైన శ్రీరాములునాయుడు గత 50సంవత్సరాలు తన జీవితాన్నే రాజకీయానికే అంకితం చేశారన్నారు. మండలంలోని పేదలకు సాయంగా ఉండేవారన్నారు. అదే బాటలో తన తనయుడు బాలాజీనాయుడు మండలాన్ని ఆదర్శంగా తీసుకువస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు దూది మోహన్, దూది మునేంద్ర, మండలకన్వీనర్ శేఖర్‌రాజు, సర్పంచ్ ధనంజయవర్మ, వైస్ ఎంపిపి మనెమ్మ, కో- ఆప్షన్‌మెంబరు పట్నంప్రభాకర్, ధర్మరాజుల ఆలయఅధ్యక్షులు పోకల సోమనాధ్, తాహశీల్దార్ రవిరాజు, ఎంపిడిఓ మురళీమోహన్, ఎంఇఓ విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్, వైకాపా నాయకుడు విశ్వనాధమొదలి యార్, విశ్రాంతి విఆర్‌ఓ సుబ్బులరాజు, పురందర్, కొప్పేటిప్రసాద్, విఆర్‌ఓ సురేష్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

